సమగ్ర సమాచార పత్రిక

www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
శనివారం, 23.05.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 211
పేజీలు: 08 వెల: రూ. 5


## త్రీ ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం

- దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు
- పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు
- వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

03



## రైతు వ్యతిరేకి.. రేవంత్ రెడ్డి

### టీఆర్ఎస్ చీఫ్ కవిత

- రైతుల సమస్యలపై సీఎం ఉదాసీనత
- రెండున్నరేళ్లుగా వ్యవసాయశాఖపై కనీసం రివ్యూ చేయలేదు
- ధాన్యం కొనకుండా, తరుగు పేరుతో రైతులకు అన్యాయం
- సచివాలయం వద్ద ధర్నా, అరెస్ట్ చేసిన పోలీసులు

03




### దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి

## ఎన్నికలకు వెళ్లాలి

### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

- కనీసం ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలి
- 2034 వరకు సీఎంగా ఉంటాననే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు
- ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర విఫలం
- రైతుల ఇబ్బందులపై రేవంత్ కు అవగాహన లేదు
- పోక్సో కేసు నిందితుడిని 9 రోజులు దాచిన ఘనత కాంగ్రెస్ ది

03



## తెలంగాణ పోలీసుల సత్తా

- తెలంగాణ పోలీసులకు పతకాల పంట
- అభినందించిన డీజీపీ శివధర్ రెడ్డి

04



### కాంగ్రెస్‌లో పదవుల

# పంచాయితీ!

### పాలమూరు నగర కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికలో మల్లగుల్లాలు

- ఎమ్మెల్యే.. డీసీసీ అధ్యక్షుడి వర్గం మధ్య పోటాపోటి
- గాంధీ భవన్ కు చేరిన నగర అధ్యక్ష ఎన్నిక పంచాయితీ
- ఇప్పటికే పాలమూరులో రెండుగా చీలిన కాంగ్రెస్
- మళ్లీ పదవుల కోసం రెండు వర్గాల మధ్య రచ్చ రచ్చ
- పదేళ్ల తరువాత అధికారంలోకి వస్తే ఇదేమి లొల్లి అంటూ అయోమయంలో పార్టీ శ్రేణులు
- రెండు వర్గాలను బుజ్జగించడంలో అధిష్టానం ఫెయిల్
- పాలమూరు లో కాంగ్రెస్ భవిష్యత్ అగమ్యగోచరం

**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి:**
పాలమూరు కాంగ్రెస్‌లో మళ్లీ పదవుల గొడవ తెరపైకి వచ్చింది.ఇప్పటికే పార్టీ రెండు వర్గాలతో సతమతం అవుతుంటే ప్రస్తుతం నగర కాంగ్రెస్ అధ్యక్షుని పదవి కోసం కీచూలాట మొదలైంది. ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల తరువాత జరిగిన పరిణామలతో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చిలిపోయింది.మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి విషయం లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మధ్య విబేధాలు రావడంతో పార్టీ రెండు మిగతా 02లో




### వందల కోట్లకు పడగలెత్తిన

## డిప్యూటీ కలెక్టర్

- ప్రభుత్వ భూములు పెద్దఎత్తున కబ్జా
- అతనికి సంబంధించిన ఎనిమిది ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు
- రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు నిర్ధారణ

03



### రాజ్యసభ

## ఎన్నికల నగారా

### 24 రాజ్యసభస్థానాలకు ఈసీ నోటిఫికేషన్



- ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నిక
- జూన్ 1 నుంచి నామినేషన్ల స్వీకరణ
- 18న పోలింగ్, అదే రోజు కౌంటింగ్

*రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జూన్ 18న పెద్దల సభకు ఎన్నికలు జరపనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. అదే రోజున ఫలితాలుంటాయి. దేశవ్యాప్తంగా 24 స్థానాలకు ఎన్నికలు జరుగుతుండగా ఏపీలో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ దాఖలుకు జూన్ 8 చివరితేదీ కాగా జూన్9న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. జూన్ 11 వరకూ విత్‌డ్రాకు సమయముంటుంది. జూన్ 20తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తోంది.*

-ముద్ర డెస్క్:

## కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్‌లో నిమ్స్ రికార్డు

- 2వేల కిడ్నీ మార్పిడిలతో దక్షిణ భారత దేశంలో నెంబర్ వన్‌గా నిమ్స్
- వైద్య బృందానికి సీఎం అభినందనలు

04



- తెలంగాణ రాజకీయాల్లో కలకలం!
- ఏరికోరి తెచ్చుకున్న రేవంత్ సర్కార్.. అంతలోనే ఏం జరిగింది?
- హైదరాబాద్ రియల్ ఎస్టేట్ 'గుండెకాయ' లాంటి పదవికి సత్యనారాయణ గుడ్‌బై!
- టీచర్ల జీతాలపై నివేదికే మురళి పదవికి ముగింపు పలికిందా?
- సీఎం నమ్మకస్తులే ఎందుకు తప్పకుంటున్నారు?
- తెలంగాణ పాలనపై విపక్షాల దాడి
- సర్కార్ వివరణ కోసం ఎదురుచూపులు!

# రాజీనామాల కలకలం!

### నిన్న రెరా చైర్మన్ సత్యనారాయణ..
### నేడు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి!

### 24 గంటల్లో ఇద్దరు కీలక చైర్మన్ల రాజీనామా

**ముద్ర డెస్క్:**
తెలంగాణ ప్రభుత్వ ఉన్నతాధికార వర్గాల్లో ఒక్కసారిగా తీవ్ర కలకలం రేగింది. సాధారణంగా ఐఏఎస్ అధికారులు పదవులకు రాజీనామా చేయడం అత్యంత అరుదైన విషయమైతే.. కేవలం 24 గంటల వ్యవధిలో ఇద్దరు కీలక బోర్డుల చైర్మన్లు తమ పదవుల నుంచి తప్పుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో నమ్మకంతో, ఒత్తిళ్లను సైతం తట్టుకుని నియమించిన ఇద్దరు ఉన్నతాధికారులు.. వరుసగా రాజీనామా లేఖలు సమర్పించడం వెనుక అసలు ఏం జరుగుతోందనే అంశం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. గురువారం నాడు తెలంగాణ 'రెరా' (RERA) చైర్మన్ సత్యనారాయణ తన పదవికి రాజీనామా చేయగా.. శుక్రవారం నాడు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సైతం తన పదవిని త్యజించారు.

**'రెరా' లో ఏం జరిగింది? రాజకీయ ఒత్తిళ్లే కారణమా?**
హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి గుండెకాయ లాంటి 'రెరా' చైర్మన్ పదవి అత్యంత డిమాండ్ ఉన్నది. ఎంతో మంది పోటీ పడినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల ఒత్తిళ్లను పక్కనబెట్టి సత్యనారాయణను ఏరికోరి ఆ పదవిలో కూర్చోబెట్టారు. కొంతకాలం పాటు ఆయన సమర్థవంతంగానే బాధ్యతలు నిర్వర్తించారు. అయితే.. ఇటీవల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంపై బీఆర్ఎస్ (గులాబీ పార్టీ) వరుసగా నెగటివ్ ప్రచారం ప్రారంభించింది. ఈ క్రమంలో సత్యనారాయణపై కూడా రాజకీయ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒకవైపు విపక్షాల ఆరోపణలు వస్తుంటే, మరోవైపు ప్రభుత్వ పెద్దల నుంచి సత్యనారాయణకు ఆశించిన స్థాయిలో సహకారం అందలేదనే ప్రచారం జరుగుతోంది. కొన్ని కీలక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దంటూ పైస్థాయి నుంచి వచ్చిన ఆదేశాల వల్ల నొచ్చుకుని, ఆయన తట్టుకోలేక పదవి నుంచి తప్పుకున్నట్లు సచివాలయ వర్గాల్లో వినిపిస్తోంది. మిగతా 02లో

### నా బాధ్యత పూర్తి చేశా..

## ఇక సెలవు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు రాజీనామా లేఖ



**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా**

**పదవీ కాలం ముగింపునకు ఇంకా నాలుగు నెలలు**

### కాళేశ్వరంలో

## శివనామస్మరణ

### త్రివేణి సంగమంలో భక్తజన సందోహం

- రెండో రోజుకు చేరిన 'సరస్వతీ' అంత్యపుష్కరాలు..
- పుష్కర స్నానాలతో మారుమోగిన కాళేశ్వరం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు




**మహాదేవపూర్, ముద్ర:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ నది అంత్య పుష్కరాలు రెండో రోజు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. తెల్లవారుజాము నుంచే వేలాదిగా భక్తులు కాళేశ్వర క్షేత్రానికి తరలివచ్చి పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించారు. గోదావరి, ప్రాణహిత, అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నదుల సంగమ ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' నినాదాలతో త్రివేణి సంగమం, ఆలయ ప్రాంగణం మారుమోగిపోయాయి. ఎండ వేడిమిని సైతం లెక్క చేయకుండా భక్తులు పుణ్యస్నానాలు చేసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు.
రోజురోజుకీ పెరుగుతున్న భక్తుల రద్దీ పుష్కరాల తొలి రోజు సుమారు 20 వేల మంది భక్తులు రాగా, రెండో రోజు ఈ సంఖ్య 40 వేల వరకు చేరినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మిగతా 02లో

## తెలంగాణ అగ్నిగోళం!

- దంచికొడుతున్న ఎండలు
- వడదెబ్బకు 22మంది మృతి
- పగటిపూట బయటకు రావద్దన్న అధికారులు

02




## హీట్ వేవ్ హై అలర్ట్

- రాష్ట్రంలో తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అప్రమత్తత
- అవసరమైతే స్థానిక సెలవులు
- 45 నుంచి 48 డిగ్రీల ఉష్ణోగ్రతలు..
- వడగాలులకు చెక్.. హీట్ షెల్టర్లు, చల్లని నీరు, ఓఆర్ఎస్ ఏర్పాట్లు

02

**ఇదీ AI ముద్ర**



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 23.05.2026
www.mudranews.in | @mudranews



## చేతిలో డబ్బు నిలవాలంటే బడ్జెట్ ప్రణాళిక



ప్రతి నెలా ప్రారంభంలోనే ఆదాయం, ఖర్చులకు సంబంధించిన ఒక స్పష్టమైన బడ్జెట్‌ను సిద్ధం చేసుకోండి. దీనివల్ల డబ్బు ఎటు వెళ్తుందో ఒక అంచనా ఉండి, అనవసర ఖర్చులను నియంత్రించవచ్చు.

# కాళేశ్వరంలో శివనామస్మరణ



(మొదటి పేజీ తరువాయి)

బస్టాండ్ నుంచి నేరుగా పుష్కర ఘాట్లకు చేరుకున్న భక్తులు స్నానాలు ఆచరించి గోదావరి తీరంలో సైకత లింగాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మరికొందరు పితృదేవతలకు శ్రాద్ధ పిండాలు సమర్పించి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**ప్రత్యేక పూజలు, హోమాలతో ఆధ్యాత్మిక వాతావరణం**

పుష్కరాల సందర్భంగా కాళేశ్వర ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు కాళేశ్వర ముక్తేశ్వరుడితో పాటు శుభానంద దేవి, సరస్వతి మాతలను దర్శించుకుంటున్నారు. అనేక మంది స్వామివారి కల్యాణంలో పాల్గొనగా, ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రత్యేక హోమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఉచితంగా మంచి నీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నారు. లడ్డూ ప్రసాదాలను భక్తులు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా స్వామీజీలు, ప్రవచనాలు**

సరస్వతి ఘాట్ వద్ద ప్రతిరోజూ సాయంత్రం హారతి కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కళాప్రదర్శనలు, పండితుల ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్వామీజీలు కాళేశ్వరాన్ని దర్శించుకుంటుండటంతో వారిని చూసేందుకు కూడా భక్తులు తరలివస్తున్నారు. భక్తులు సాయంత్రం వరకు ఘాట్ల వద్దే ఉండి హారతి కార్యక్రమాలను, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు.




**సౌకర్యాల సమాచారం లేక భక్తుల అవస్థలు**

పుష్కరాల కోసం ప్రభుత్వం ప్రత్యేక బస్సు సౌకర్యాలు, తాగునీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసినప్పటికీ సరైన మార్గదర్శకాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి సరస్వతి ఘాట్ వరకు ఉచిత బస్సులు నడుపుతున్నా, తిరుగు ప్రయాణానికి సంబంధించిన సమాచారం స్పష్టంగా లేక భక్తులు తికమకపడుతున్నారు. దర్శనం అనంతరం పాత బస్టాండ్ దారిని చూపడంతో భక్తులు ఎండలో నడుచుకుంటూ కొత్త బస్టాండ్‌కు చేరాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఉచిత మంచినీటి కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలియక పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సమాచారం అందిస్తే భక్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని భక్తులు కోరుతున్నారు.

**భక్తుల సౌకర్యాలపై యంత్రాంగం దృష్టి**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు. పుష్కర ఘాట్లు, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగుతున్నాయి. మండుటెండల దృష్ట్యా ప్రతి కీలక కేంద్రంలో మంచినీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో వైద్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసింది. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, రవాణా శాఖలు నిరంతరం సేవలందిస్తున్నాయి.



**శని, ఆదివారాలకు ప్రత్యేక అప్రమత్తత అధికారులకు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు**

శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల క్రమబద్ధీకరణ, తాగునీరు, ఆరోగ్య సేవలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భక్తుల క్యూ లైన్ల నిర్వహణ, అదనపు సిబ్బంది నియామకం, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు 800 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటుండగా, అవసరమైతే అదనపు బలగాలను సిద్ధంగా ఉంచినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# 'రాజీ'నామాల కలకలం!

(మొదటి పేజీ తరువాయి)

**మురళి నివేదిక.. విద్యాశాఖలో చిచ్చు!**

గతంలో ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి సంచలనం సృష్టించిన ఆకునూరి మురళి.. ఆ తర్వాత ఏపీ విద్యా కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి ప్రమాణాలు తెచ్చి రికార్డు సృష్టించారు. ఆయన పనితీరు నచ్చి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు క్యాబినెట్ ర్యాంకు హోదాతో తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. అయితే, ఆయన ఇచ్చిన ఒక నివేదికే ఆయన పదవికి ఎసరు తెచ్చినట్లు తెలుస్తోంది.

**ఆకునూరి మురళి నివేదికలోని ముఖ్యాంశాలు**

తెలంగాణ ప్రభుత్వ టీచర్ల జీతాలు ఇప్పటికే ఎక్కువగా ఉన్నాయి.. వాటిని ప్రస్తుతానికి పెంచాల్సిన అవసరం లేదు. 10వ తరగతి, ఇంటర్ విద్యను బలోపేతం చేయాలి. తమిళనాడు, కేరళ తరహాలో 10వ తరగతిని ప్లస్-2 విధానంలోకి మార్చాలి.

**నివేదికపై సీఎం రేవంత్ ఆగ్రహం.. విపక్షాల అస్త్రం!**

మురళి సమర్పించిన ఈ నివేదిక తెలంగాణ రాజకీయాల్లో పెను తుఫాను సృష్టించింది. ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతాల పెంపు అవసరం లేదన్న ప్రతిపాదనపై టీచర్లలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీనిని బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంపై పొలిటికల్ అస్త్రంగా మలచుకుని నెగటివ్ ప్రచారం మొదలుపెట్టింది. దీంతో ఉపాధ్యాయుల్లో ప్రభుత్వం పట్ల చెడ్డపేరు వస్తుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మురళిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న విమర్శలు, విభేదాల పట్ల తీవ్ర నిరాశకు లోనైన ఆకునూరి మురళి.. శుక్రవారం నాడు తన రాజీనామా లేఖను నేరుగా సీఎంఓకు పంపించారు.

**సమాధానం చెప్పాల్సిన బాధ్యత సర్కార్‌దే!**

అధికార దర్పం, క్యాబినెట్ హోదా, అత్యున్నత జీతభత్యాలు, సీఎం స్థాయి వ్యక్తులతో పరిచయాలు.. ఇన్ని ఉన్నా ఇద్దరు సమర్థులైన అధికారులు అర్ధాంతరంగా తప్పుకోవడం వెనుక ఖచ్చితంగా పెద్ద కారణాలే ఉండి ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వరుసగా జరిగిన ఈ రెండు రాజీనామాల సంచలనంపై తెలంగాణ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది, ఎలాంటి వివరణ ఇస్తుందనేది రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపుతోంది.



# తెలంగాణ అగ్నిగోళం!

ముద్ర డెస్క్ :

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు భగ్గుమంటున్నాయి. ఉదయం నుంచే మండిపోతున్న సూర్యుడు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడగాల్పుల ప్రభావంతో వడదెబ్బ కేసులు పెరుగుతున్నాయి. గత రెండు రోజులుగా నమోదవుతున్న తీవ్ర ఎండల కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు 22 మంది వడదెబ్బకు మృతిచెందినట్లు సమాచారం. మరోవైపు వందలాది మంది అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, కూలీలు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు.

వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం మరో రెండ్రోజుల పాటు వడగాల్పులు కొనసాగే అవకాశం ఉంది. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, తలకు గుడ్డ కట్టుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# సరస్వతీ నవరత్న మాల హారతి ప్రత్యక్ష ప్రసారం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ముద్ర, మహాదేవపూర్:

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల్లో భాగంగా ప్రతి రోజు కాశి పండితులచే నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి ప్రతి రోజు రాత్రి 7.30 గంటల నుండి దేశ, విదేశాల్లో నివసిస్తున్న భక్తులు వీక్షించడానికి వీలుగా సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ రోజు రాత్రి 7.30 గంటల నుంచి నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి కాశీలో అత్యంత ప్రజాదరణ పొందిన గంగా హారతినిచ్చే పండితుల ద్వారా నిర్వహించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 45 నిమిషాల పాటు సాగే సరస్వతి నవరత్నమాల హారతిలో తొమ్మిది హారతులను కాశీ పండితులు ఇస్తున్నారు.

★సరస్వతి నవరత్నమాల స్తోత్రం తొమ్మిది హారతులు.
★ఓంకార హారతి పాపాలు పోగొడుతుంది.
★నాగ హారతి – సర్పదోషాన్ని పోగొట్టి సంతానాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది
★పంచ హారతి – దీర్ఘాయుష్షును ఇస్తుంది.
★సూర్య హారతి రోగాలను మాపి యోగశక్తిని, ఆరోగ్యాన్ని ఇస్తుంది.



★చంద్ర హారతి – పాడి పంటలను, దాంపత్య సౌఖ్యాన్ని, మన: శాంతినిస్తుంది.
★నంది హారతి – ధర్మ బుద్ధిని, కీర్తిని, భక్తిని, యుక్తిని, శక్తిని, విద్యా బుద్ధినిస్తుంది.
★సింహ హారతి. ధైర్య సాహసాన్ని, నాయకత్వాన్ని, విజయాన్నిస్తుంది.
★కుంభ హారతి సంపదను, సంతుష్టిని, పుష్టిని కోటి సుఖాలను అందిస్తుంది.
★నక్షత్ర హారతి – నిర్మలమైన మనస్సును, సౌందర్యాన్ని, కీర్తిని అందిస్తుంది.

# నా బాధ్యత పూర్తి చేశా.. ఇక సెలవు

ముద్ర, తెలంగాణ బ్యూరో :

రాష్ట్ర విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తన పదవికి ఆకస్మికంగా రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు పంపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం, సంస్కరణల కోసం ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి, దానికి చైర్మన్ ఆకునూరి మురళిని నియమించిన సంగతి తెలిసిందే. తన పదవీ కాలం ముగియడానికి ఇంకా నాలుగు నెలల సమయం ఉండగానే, ముందే ఆయన పదవి నుంచి తప్పుకోవడం రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**లేఖలో ఏముందంటే..?**

తన రాజీనామాకు గల కారణాన్ని ఆకునూరి మురళి సీఎస్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యా కమిషన్ చైర్మన్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను, పనిని విజయవంతంగా పూర్తి చేశానని ఆయన అందులో పేర్కొన్నారు. బాధ్యత నెరవేరినందున పదవి నుంచి తప్పుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై నిరంతరం గళమెత్తే ఆకునూరి మురళి.. కమిషన్ చైర్మన్ విద్యా రంగంలో కీలక మార్పుల కోసం ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేశారు. అయితే, పదవీ కాలం ఉండగానే ఆయన తప్పుకోవడం వెనుక కేవలం పని పూర్తి కావడమే కారణమా, లేక అంతర్గతంగా మరేదైనా సమీకరణాలు ఉన్నాయా అన్న కోణంలో చర్చలు మొదలయ్యాయి.

# హీట్ వేవ్ హై అలర్ట్..

ముద్ర, అమరావతి:

రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు. తీవ్రస్థాయి ఎల్ నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీ ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వడగాలుల నుంచి ఎలా రక్షించు కోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు సీఎంకు వివరించారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామని తెలియచేశారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

**పచ్చదనం పెంపుపై దృష్టి**

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగు నీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని.. ఈ ఏడాదిలోనూ ఎల్నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు వివరించారు. గడచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే... పచ్చదనం పెరుగుతుందని... తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని స్పష్టం చేశారు. తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో హెచ్చరికలు, అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం చేరవేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వచ్చే వారం రోజుల పాటు నిత్యం ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, పురపాలక, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ లో పదవుల పంచాయితీ!

(మొదటి పేజీ తరువాయి)

వర్గాలుగా విడిపోయింది. ఆనంద్ గౌడ్‌కు మేయర్ పదవి ఇవ్వాలని డీసీసీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత, మాజీ డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్ల కొత్వాల్ పట్టుబట్టగా.. కార్పొరేషన్ ఎన్నికల్లో సొంత అభ్యర్థుల ఓటమికి ఆయన కారణమని ముడా చైర్మన్ లక్ష్మన్ యాదవ్, ఎన్‌పి వెంకటేష్, వినోద్ తదితరులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆనంద్ గౌడ్ భార్యకు మేయర్ పదవి దక్కక, ముదిరాజ్ వర్గానికి మేయర్, రెడ్డి సామాజిక వర్గానికి డిప్యూటీ మేయర్ పదవులు వెళ్లాయి. అప్పటి నుంచి ఎమ్మెల్యే వర్గం, డీసీసీ వర్గం మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే కార్యక్రమాలకు డీసీసీ వర్గం దూరంగా ఉంటుండగా, ఇప్పుడు నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మరోసారి రెండు వర్గాలు పోటీపడుతున్నాయి. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మైనారిటీ నేత సిరాజ్ ఖాద్రి పేరును ప్రతిపాదించగా, ప్రత్యామ్నాయంగా లక్ష్మన్ యాదవ్ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరోవైపు డీసీసీ వర్గం మాత్రం ఆనంద్ గౌడ్‌కే అవకాశం ఇవ్వాలని పట్టుబడుతోంది. ఈ వర్గపోరు గాంధీ భవన్ వరకు చేరి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు తలనొప్పిగా మారింది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా, పదవుల పంచాయితీతో పార్టీ శ్రేణులు అయోమయంలో ఉన్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే పాలమూరులో కాంగ్రెస్ భవిష్యత్ కష్టమేనని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 23.05.2026
www.mudranews.in | @mudranews



**'పొదుపు' మొదట, 'ఖర్చు' తర్వాత**

ఆదాయం రాగానే ముందుగా కొంత మొత్తాన్ని పొదుపు ఖాతాలోకి మార్చిన తర్వాతే మిగిలిన డబ్బుతో ఖర్చులు ప్లాన్ చేయండి. ఖర్చులన్నీ అయ్యాక దాచుకుందాం అనుకుంటే చివరకు చేతిలో రూపాయి కూడా మిగలదు.




## కోట్లకు పడగలెత్తిన డిప్యూటీ కలెక్టర్

**ప్రభుత్వ భూములు పెద్దఎత్తున కబ్జా**
**అతనికి సంబంధించిన ఎనిమిది ఇళ్లపై ఏసీబీ అధికారులు**
**ఏకకాలంలో దాడులు**
**రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు నిర్ధారణ**



**ముద్ర, రంగారెడ్డి :** గతంలో మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆయనకు సంబంధించిన ఎనిమిది ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో వంశీ మోహన్ కు సంబంధించి.. రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతడిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును అధికారులు నమోదు చేశారు. వంశీ మోహన్ పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కాజేసినట్లు ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. శేరిలింగంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో వంశీ మోహన్ ఆర్డీవోగా పనిచేశారు. అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో ఎనిమిది ఎకరాల భూమిని ఆయన కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు భూమిని తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి.. దానిని రియల్టర్ కు కట్టెబట్టినట్లు విమర్శలు వచ్చాయి. ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్ ను వంశీ మోహన్ తీసుకున్నట్లు ఈ సోదాల్లో ఏసీబీ గుర్తించారు. కాగా ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో వంశీ మోహన్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

## ఏసీబీ వలలో నర్సాపూర్ ఏడీఈ



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ జిల్లా నర్సాపూర్ విద్యుత్ సబ్ డివిజన్ ఆపరేషన్స్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏసీబీకి చిక్కారు. నర్సాపూర్ పట్టణంలోని విద్యుత్ ఏడీ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో అధికారుల దాడులు చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.25 వేల డబ్బులు తీసుకుంటుండగా ఏడీఈ ఎంవీ రమణ రెడ్డిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏడీఈ ఎం.వి. రమణారెడ్డి తన విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెందిన రూ. 3,13,882 విలువైన 11 వర్క్ బిల్లుల మంజూరుకు లంచం డిమాండ్ చేశారు. రమణారెడ్డిని విచారణ కోసం రెండవ అదనపు ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతోందన్నారు. ఫోన్ నంబర్ 1064కు కాల్ చేయండిఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ అయిన 1064ను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ సూచించారు. తెలంగాణ ఏసీబీ సంప్రదింపు వివరాల కోసం ఏసీబీ క్యూఆర్ కోడ్ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించబడుతుందన్నారు. బాధితుడు/ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## పిడుగుపాటుకు మూడు ఎడ్లు మృతి



**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో పిడుగుపాటు ఘటన విషాదాన్ని నింపింది. భారీ వర్షం సమయంలో పిడుగు పడటంతో మూడు పశువులు మృతి చెందాయి.గ్రామానికి చెందిన రైతు బుద్దుల శేఖర్‌కు చెందిన పశువులను పొలంలో కట్టేసి ఉంచగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతి చెందిన వాటిలో కాడెద్దులు కూడా ఉన్నట్లు సమాచారం. వ్యవసాయం కోసం కాడెద్దులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుకు ఈ ఘటన తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది.పిడుగుపాటుతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. జీవనాధారం కోల్పోవడంతో రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది.బాధిత రైతుకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### ప్రజాపాలన కార్యక్రమానికి వెళ్తూ
## పంచాయతీ కార్యదర్శి దుర్మరణం

**ముద్ర ప్రతినిధి, నాగర్ కర్నూల్:** నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్వగ్రామమైన యనమన్బెట్ల నుంచి నాగర్‌కర్నూలుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి బయలుదేరిన పవన్ కుమార్, కల్వకోలు – చెన్నపురంపల్లి మధ్య ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వచ్చిన హైదరాబాద్‌కు చెందిన కారు బైక్‌ను ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే పవన్ కుమార్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ప్రజాపాలన కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం జిల్లా వ్యాప్తంగా విషాదాన్ని నింపింది. పవన్ కుమార్ మృతిపై సహచర ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

# త్రీ ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

**తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతం**
**దేశ సగటు కంటే వేగంగా వృద్ధి రేటు**
**పట్టణీకరణతో సేవల రంగానికి భారీ అవకాశాలు**
**విద్యార్థుల రుణాలు భవిష్యత్ పెట్టుబడులు**
**వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంపు**
**బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




**ముద్ర, తెలంగాణ బ్యూరో :** సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారత, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ పునరుజ్జీవనానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.తెలంగాణ వృద్ధి రేటు ప్రస్తుతం 10.7 శాతంగా ఉండగా, దేశ సగటు 8.2 శాతమేనని చెప్పారు. దేశ తలసరి ఆదాయం రూ.2.1 లక్షలు కాగా, తెలంగాణలో అది రూ.4.18 లక్షలకు చేరిందన్నారు. రాష్ట్రంలో బ్యాంకుల డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లు, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తి 130.78 శాతంగా నమోదైందన్నారు.వ్యవసాయ రుణాల పంపిణీలో బ్యాంకులు లక్ష్యాలను మించి పనిచేశాయని భట్టి ప్రశంసించారు. రూ.1.65 లక్షల కోట్ల లక్ష్యానికి గాను రూ.1.68 లక్షల కోట్ల రుణాలు ఇచ్చి 101.88 శాతం సాధించాయని తెలిపారు. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులకు బ్యాంకులు మరింత సహకారం అందించాలని సూచించారు.సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళితులు, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థుల రుణాలను భవిష్యత్తుపై పెట్టుబడిగా చూడాలని సూచించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణ స్థిరమైన ప్రగతి సాధిస్తోందని, సౌరశక్తి ప్రాజెక్టులు, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాట్లకు బ్యాంకులు రుణసహాయం పెంచాలని అన్నారు. ప్రజల డబ్బును రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే రంగాలకు వ్యూహాత్మకంగా మళ్లించాలని బ్యాంకులకు సూచించారు.మహిళా ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్‌లో మహిళా సంఘాలకు రుణాల పంపిణీని యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నట్లు తెలిపారు. మురికివాడల యువ మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.రాష్ట్రంలో త్వరలో ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ రంగాల్లో ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. దీని ద్వారా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యమన్నారు.సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలి



**సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్**
**కనీసం ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలి**
**2034 వరకు సీఎంగా ఉంటాననే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు**
**ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర విఫలం**
**పోక్సో నిందితుడిని 9 రోజులు దాచిన ఘనత కాంగ్రెస్ ది**

**ముద్ర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసం కోల్పోయిందని, నిజంగా 2034 వరకు అధికారంలో ఉంటామనే ధైర్యం ఉంటే వెంటనే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా బీఆర్ఎస్ ధైర్యంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. తాను బండి సంజయ్‌లా తన కొడుకు పేరు కేసుల్లో వాడొద్దంటూ కోర్టుల నుంచి ఆదేశాలు తెచ్చుకునే వ్యక్తిని కాదని వ్యాఖ్యానించారు. తన బావమరిది ఫామ్‌హౌస్ కేసులో ఏమీ దొరకలేదని ప్రభుత్వ అధికారులే తేల్చిచెప్పారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఇప్పటివరకు కనీసం 35 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని, కానీ ప్రభుత్వం మాత్రం 50 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయని అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. రైతులు రోడ్లపై నిరసనలు తెలుపుతున్నారని, ఆ ఆందోళనల్లో కాంగ్రెస్ కార్యకర్తలే పాల్గొంటున్నారని ఎద్దేవా చేశారు. ఏ గ్రామానికైనా వెళ్లి పరిస్థితులు పరిశీలించేందుకు తాము సిద్ధమని, 80 శాతం కొనుగోళ్లు జరిగాయని నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కంటే భూ దోపిడీపైనే ఎక్కువ ఆసక్తి ఉందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు భారీ స్థాయిలో భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నారని, కేసముద్రంలో అసైన్డ్ భూములను ఆక్రమించారని ఆరోపించారు. శంషాబాద్‌లో సీఎం అనుచరులు అధికారులపై ఒత్తిడి తెచ్చి 90 ఎకరాల సీలింగ్ భూమిని కేటాయించుకుని వేల కోట్ల భూ దందాకు తెరలేపారని విమర్శించారు. ఈ వ్యవహారం ఏసీబీ దాడుల్లో బయటపడింద న్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి నిందితుడిని 9 రోజుల పాటు కాపాడారని ఆరోపించారు. ఓ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే తెలుగు మీడియా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రధాని మోదీ పర్యటన వల్ల నిందితుడిని అరెస్ట్ చేయలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. హైకోర్టు బెయిల్ నిరాకరించిన తర్వాతే అరెస్ట్ డ్రామాలు మొదలయ్యాయని విమర్శించారు. నిందితుడు బండి భగీరథ్‌ను సీఎం బంధువులకు చెందిన మెడికవర్ ఆస్పత్రిలో దాచారని ఆరోపించిన కేటీఆర్, బాధితురాలి వివరాలు బయటపెట్టిన బీజేపీ నేతలపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కొడుకును దాచిపెట్టిన బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేయాలని కోరారు.మైనర్ బాలికకు న్యాయం కోసం పోరాడిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అభినందించారు.

## రైతు వ్యతిరేకి.. రేవంత్ రెడ్డి

**రైతుల సమస్యలపై సీఎం ఉదాసీనత**
**వ్యవసాయశాఖపై రివ్యూ లేదు**
**ధాన్యం కొనకుండా, తరుగు పేరుతో రైతులకు అన్యాయం**
**టీఆర్ఎస్ చీఫ్ కవిత**
**సచివాలయం వద్ద ధర్నా, అరెస్ట్ చేసిన పోలీసులు**



**ముద్ర, తెలంగాణ బ్యూరో:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలపై దుర్మార్గంగా వ్యవహరిస్తోందని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు వరి కుప్పలపై చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు, తరుగు పేరుతో రైతులకు అన్యాయం చేయవద్దంటూ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. టీఆర్ఎస్, శ్రేణులు, మహిళలు, రైతులు ఈ ధర్నాలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ రైతుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించడం లేదన్నారు. రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖపై కనీసం సమీక్ష చేయలేదని మండిపడ్డారు. ధర్నాకు దిగిన కవితతో సహా రైతులు, మహిళలను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. మహిళలు, రైతులు అని కూడా చూడకుండా ఓవరాక్షన్ చేశారు. కవితను అరెస్ట్ చేసి ఫలక్ నుమా స్టేషన్ కు తరలించి అనంతరం విడుదల చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 48 డిగ్రీల ఎండలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడుతుంటే వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఇది కర్కోటక, అమానవీయ ప్రభుత్వమని మండిపడ్డారు. కనీసం రైతులు పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ సర్కార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలనే తాము సచివాలయం ఎదుట వడ్లు పోసి నిరసన తెలిపామని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేయకపోగా తరుగు పేరుతో రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు బోనస్ ఎగ్గొట్టేందుకే గ్రేడ్ ఏ ధాన్యాన్ని గ్రేడ్ బీ అని రిజిస్టర్ చేస్తున్నారని చెప్పారు. కలెక్టర్లు కూడా రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోని రైతుల సమస్యలను పట్టించుకోవాలన్నారు. లేదంటే నేటి నుంచి అన్ని జిల్లాల్లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వడ్లు, జొన్నలు, పొద్దు తిరుగుడు సహా అన్ని పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్ట పరిహారం ఇవ్వాలని, రైతుల గోసను సీఎం పట్టించుకోవాలని సూచించారు. దళారుల చేతిలో మోసం పోకుండా చర్యలు చేపట్టాలన్నారు. సీఎం వ్యవసాయ శాఖ మీద సమీక్ష నిర్వహించి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనాలని డిమాండ్ చేశారు.

## డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తెలంగాణ రోల్ మోడల్

**తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**   **ప్రజల ముంగిటకే ప్రభుత్వ పౌర సేవలు**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో తెలంగాణను ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్ 2026లో మాట్లాడారు. ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గ్లోబల్ ఏకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకు పోతున్నదని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ–డిఫైన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కు అనుగుణంగా మార్పులను అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తున్నదన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకో సిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. మారుతున్న ట్రెండ్స్‌కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్‌పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్–ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజారాణి జంపాల, ఎన్ఎస్ఈ సీఐఎస్ఓ రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే పాల్గొన్నారు.



### అవసరాలు వర్సెస్ కోరికలు

ఏదైనా వస్తువు కొనే ముందు అది మీ 'అవసరమా' లేదా కేవలం 'కోరికనా' అని ఒక్క క్షణం ఆలోచించండి. విలాసాలకు ప్రాధాన్యత తగ్గించి, జీవనానికి అవసరమైన వాటికే ముందుగా ఖర్చు పెట్టడం అలవాటు చేసుకోండి.




# మేం కాక్రోచెస్ అయితే ఏంటి?

మే 15, 2026న సుప్రీంకోర్టులో జరిగిన ఒక విచారణ దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయవాది హోదాను నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది సంజయ్ దూబే దాఖలు చేసిన పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సీజేఐ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. కొందరు నిరుద్యోగ యువకులు సోషల్ మీడియా కార్యకర్తలుగా, ఆర్టీఐ యాక్టివిస్టులుగా, ఉద్యమకారులుగా మారి వ్యవస్థపై దాడి చేస్తున్నారని, అలాంటి వారు "కాక్రోచెస్" లాంటి పరాన్నజీవులుగా మారుతున్నారని వ్యాఖ్యానించినట్లు వార్తలు వెలువడ్డాయి.

ఈ వ్యాఖ్యలు మరుసటి రోజే దేశవ్యాప్తంగా వైరల్ అయ్యాయి. ముఖ్యంగా నిరుద్యోగ యువతలో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి. "మమ్మల్ని బొద్దింకలతో పోల్చుతారా?" అనే ఆగ్రహం సోషల్ మీడియాలో వ్యక్తమైంది. ఇదే సమయంలో మహారాష్ట్రకు చెందిన అభిజిత్ దీప్కే అనే యువకుడు "కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)" పేరుతో సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమాన్ని ప్రారంభించాడు.

"అవును... మేం కాక్రోచెస్ అయితే ఏంటి? అవినీతి, లంచగొండితనం, నిరుద్యోగం గురించి ప్రశ్నించకూడదా?" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ఉద్యమం కొద్ది రోజుల్లోనే సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వేదికలపై లక్షలాది పోస్టులు వెలువడ్డాయి. "థాంక్యూ సూర్యకాంత్ జీ" అంటూ వ్యంగ్య పోస్టులు, మీమ్స్, ఏఐ జనరేటెడ్ చిత్రాలు వైరల్ అయ్యాయి.

ఈ ఉద్యమం వెనుక ఉన్న అసలు భావోద్వేగం యువతలో




పెరుగుతున్న అసంతృప్తి. నీట్ పేపర్ లీకేజీలు, ఉద్యోగ అవకాశాల కొరత, పెట్రోల్–డీజిల్ ధరల పెరుగుదల, రూపాయి విలువ పడిపోవడం, అవినీతి, లంచగొండితనం వంటి అంశాలపై యువత చాలా కాలంగా అసహనం వ్యక్తం చేస్తోంది. కోచింగ్ కోసం కుటుంబాలు ఆస్తులు అమ్ముకుంటూ పిల్లలను చదివిస్తుంటే, పరీక్షలలో అక్రమాలు జరగడం యువతను తీవ్ర నిరాశలోకి నెడుతోంది.

ఇలాంటి పరిస్థితుల్లో సోషల్ మీడియాలో ప్రశ్నలు వేస్తే మమ్మల్ని "పరాన్నజీవులు", "సోమరిపోతులు" అంటారా? అనే ప్రశ్నతోనే సీజేపీ ఉద్యమం రూపుదిద్దుకుంది. ప్రభుత్వ విధానాలను విమర్శించే ప్రతి ఒక్కరిని తక్కువ చేసి మాట్లాడుతున్నారనే భావన యువతలో పెరుగుతోంది.

అభిజిత్ దీప్కే ప్రస్తుతం అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో పబ్లిక్ రిలేషన్స్ కోర్సు చదువుతున్నాడని సమాచారం. గతంలో ఆప్ సోషల్ మీడియా వాలంటీర్‌గా కూడా పనిచేశాడు. భారతదేశంలో పాలన వ్యవస్థల లోపాలను ప్రశ్నించడమే ఈ వేదిక లక్ష్యమని ఆయన చెబుతున్నాడు.

సీజేపీలో చేరడానికి కూడా కొన్ని "వ్యంగ్య అర్హతలు" ప్రకటించారు. నిరుద్యోగి అయి ఉండాలి, ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం ఉండాలి, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి, సెక్యులర్–సోషలిస్ట్ భావాలు కలిగి ఉండాలి అంటూ గూగుల్ ఫామ్ విడుదల చేశారు.అలాగే పార్టీ పేరుతో విడుదల చేసిన 5 అంశాల మేనిఫెస్టో కూడా వైరల్ అయింది. రిటైర్డ్ సీజేఐలకు రాజ్యసభ సీట్లు ఇవ్వకూడదనడం, మహిళలకు 50 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం, పార్టీ ఫిరాయింపులపై 20 ఏళ్ల నిషేధం విధించడం, మీడియా సంస్థలపై దర్యాప్తు వంటి అంశాలు అందులో ఉన్నాయి.సోషల్ మీడియాలో మహువా మొయిత్రా, మనీష్ సిసోడియా, కీర్తి ఆజాద్, ధృవ్ రాఠీ వంటి ప్రముఖులు ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నట్లు పోస్టులు కూడా వైరల్ అవుతున్నాయి.

ప్రస్తుతం "కాక్రోచ్ జనతా పార్టీ" కేవలం ఒక సోషల్ మీడియా వ్యంగ్య ఉద్యమం మాత్రమేనా? లేక భవిష్యత్తులో రాజకీయ రూపం దాల్చుతుందా? అనే చర్చలు కూడా మొదలయ్యాయి. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. యువతలో పేరుకుపోతున్న అసంతృప్తి, నిరాశ, కోపం ఇప్పుడు సోషల్ మీడియా ద్వారా కొత్త రూపంలో బయటపడుతోంది. "మేం కాక్రోచెస్ అయితే ఏంటి?" అనే ప్రశ్న ఇప్పుడు కేవలం ఒక సెటైర్ కాదు... వ్యవస్థను ప్రశ్నించే యువత గొంతుకగా మారుతోంది.

- డాక్టర్ మెంతబోయిన సైదులు
90 109 109 56



### గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తాం

**డిజిపిని కలిసిన వైపిసీ బృందం**



**ముద్ర, హైదరాబాద్ :** యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ గత పదిహేను సంవత్సరాల నుంచి రెండు తెలుగు రాష్ట్రాలలో అవినీతి నిర్మూలన కోసం వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా శుక్రవారం తెలంగాణ నూతన డిజిపిగా బాధ్యత లు స్వీకరించిన సి.వి. ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్నాం. అందులో భాగంగా రోజురోజుకు విచ్చలవిడిగా పెరిగిపోతున్న గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో తాము కూడా తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పిస్తాం మాకు అవగాహనతో పాటు, అవకాశం ఇవ్వాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి, డిజిపిని కోరారు. వారు వెంటనే స్పందించి ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు రావడం మంచి పరిణామమని తెలుపుతూ డైరెక్టర్ ఈగల్ కలవాలని లెటర్ మీద రాసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఏసీ గ్రేటర్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, శ్రీధర్ రెడ్డి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ లో నిమ్స్ రికార్డు

**2వేల కిడ్నీ మార్పిడిలతో దక్షిణ భారత దేశంలో నెంబర్ వన్‌గా నిమ్స్**
**వైద్య బృందానికి సీఎం అభినందనలు**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్స్ లో అరుదైన మైలురాయిని అందుకున్న నిమ్స్ వైద్య బృందానికి సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌లో దేశంలోనే అరుదైన రికార్డు నమోదు చేసింది. నిమ్స్ యూరాలజీ విభాగం ఇప్పటివరకు 2వేల కిడ్నీ మార్పిడులు పూర్తి చేసింది. కిడ్నీ మార్పిడిల్లో దక్షిణ భారత దేశంలో నిమ్స్ నెంబర్ వన్‌గా నిలిచింది. దేశంలో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్‌లో గుజరాత్ లోని ఐకెడీఆర్‌సీ నెంబర్ వన్ స్థానంలో ఉంది. సెకండ్ ప్లేస్‌లో లూథియానా క్రిస్టియన్ కాలేజీలో ఉండగా.. నిమ్స్ మూడో స్థానంలో ఉంది. ఈ అరుదైన మైలురాయిని సాధించి కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ 2,000 మందిలో 1,900 మంది అంటే 95శాతం మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవటం విశేషం. 2023 జనవరి నుంచి గడిచిన మూడు ఏండ్ల నాలుగు నెలల్లోనే.. 500 కిడ్నీ మార్పిడులు చేసి రికార్డు నెలకొల్పింది.

### నౌహీరా షేక్ అరెస్ట్..!

**హీరాగోల్డ్ మల్టీ-క్రోర్ ఇన్వెస్ట్‌మెంట్ కుంభకోణంలో నిందితురాలు**
**హర్యానాలోని గుర్గావ్‌లో అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** హీరాగోల్డ్ మల్టీ–క్రోర్ ఇన్వెస్ట్‌మెంట్ కుంభకోణం కేసులో ప్రధాన నిందితురాలు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నౌహీరా షేక్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. గత కొద్దిరోజులుగా దర్యాప్తు సంస్థల కళ్లుగప్పి అజ్ఞాతంలో ఉంటున్న ఆమెను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం హర్యానాలోని గుర్గావ్‌లో అదుపులోకి తీసుకున్నారు. సుప్రీంకోర్టు బెయిల్ రద్దు చేసిన తర్వాత చట్టానికి దొరక్కుండా నౌహీరా షేక్ పరారయ్యారు. గుర్గావ్‌లోని ఓ అద్దె నివాసంలో ఆమె నకిలీ పేరుతో, ఫోర్జరీ చేసిన ఆధార్ కార్డు, ఇతర నకిలీ గుర్తింపు పత్రాలను ఉపయోగించి మారువేషంలో తలదాచుకున్నట్లుగా దర్యాప్తులో తేలింది. హ్యూమన్, టెక్నికల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా నిఘా పెట్టిన ఈడీ హైదరాబాద్ జోనల్ బృందం శుక్రవారం ఉదయం ఆమె ఉన్న లొకేషన్‌ను గుర్తించి అదుపులోకి తీసుకుంది. గుర్గావ్‌లో అరెస్ట్ చేసిన అనంతరం నౌహీరా షేక్‌ను ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. ఇక్కడికి తీసుకువచ్చిన తర్వాత బేగంపేట కోర్టు న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు వైద్య పరీక్షల అనంతరం ఆమెను జైలుకు తరలించారు. కాగా, నకిలీ గుర్తింపు పత్రాలను ఉపయోగించినందుకు గుర్గావ్ పోలీసుల చేత ఆమెపై విడిగా మరో ఫోర్జరీ కేసు నమోదు చేయించేందుకు కూడా ఈడీ సిద్ధమవుతోంది.

**రూ.5వేల కోట్ల భారీ కుంభకోణం..**

హీరా గ్రూప్ సంస్థల పేరిట ఏడాదికి 36 శాతం చొప్పున భారీ లాభాలు ఇస్తామని నమ్మించి రూ.లక్షలు అమాయక ప్రజల నుంచి సుమారు రూ.5,978 కోట్లు వసూలు చేసి మోసగించినట్లు నౌహీరా షేక్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఈడీ ఈ కేసులో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద హీరా గ్రూప్‌నకు చెందిన రూ.400 కోట్లకు పైగా విలువైన ఆస్తులను జప్తు చేసింది.

### శంషాబాద్ విమానాశ్రయంలో 10 కేజీల గాంజా స్వాధీనం

**బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి లగేజీలో గుర్తించిన కస్టమ్స్ అధికారులు**

**ముద్ర, రంగారెడ్డి :** శంషాబాద్ విమానాశ్రయంలో మరోసారి గాంజా స్మగ్లింగ్ యత్నం బయటపడింది. శుక్రవారం ఉదయం బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి లగేజీలో 10కేజీల గాంజాను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. గాంజా స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. లగేజీ బ్యాగ్ కింది భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన ప్యాకెట్లలో గాంజాను దాచి తరలించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. స్కానింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించడంతో లగేజీని తనిఖీ చేయగా గాంజా స్మగ్లింగ్ ఉదంతం బయటపడింది. అధికారులు గాంజాను స్వాధీనం చేసుకుని.. నిందితుడిని విచారించారు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. స్మగ్లింగ్ నెట్‌వర్క్ వెనుక ఉన్నవారిని గుర్తించేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు.

**డ్రగ్ స్మగ్లింగ్‌కు హాట్ స్పాట్‌గా...**

గత కొన్ని నెలలుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు డ్రగ్ స్మగ్లింగ్‌కు హాట్ స్పాట్‌గా మారింది. బ్యాంకాక్, దుబాయ్ వంటి నగరాల నుంచి గాంజా తరలింపు యత్నాలు తరచుగా జరుగుతున్నాయి. ఏప్రిల్ నెలలో 13.2 కేజీల గాంజా పట్టుబడగా.. ఓ ప్రయాణికుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఈనెలలో రెండు సార్లు 8.7కేజీల గాంజాను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికులు బాటిళ్లు, స్నాక్స్ టిన్లలో గాంజాను దాచినట్లు అధికారులు తెలిపారు.

### కనీస వేతనాల పేరిట కార్మికులను మోసం చేయొద్దు

**ముద్ర, హైదరాబాద్ :** కార్మికులకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కేంద్ర కార్మిక శాఖ మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కనీస వేతనాల పెంపు కార్మికుల జీవన అవసరాలకు ఏమాత్రం సరిపోదని విమర్శించారు. విద్య, వైద్యం, ఇంటి అద్దెలు, రవాణా, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో కార్మికులకు తగిన స్థాయిలో వేతనాలు నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.22 వేలు, సెమీ స్కిల్డ్ వారికి రూ.27 వేలు, స్కిల్డ్ వారికి రూ.31 వేలు, హై స్కిల్డ్ కార్మికులకు రూ.36 వేలు కనీస వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అసంఘటిత కార్మికుల హక్కులను ప్రభుత్వం కాపాడాలని కోరారు. "వేతనం వరం కాదు.. కార్మికుడి హక్కు" అని దత్తాత్రేయ స్పష్టం చేశారు.

### బండి భగీరథ కస్టడీ పిటిషన్ విచారణ 26కు వాయిదా

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** బండి భగీరథకు సంబంధించిన కస్టడీ పిటిషన్ విచారణ ఈ నెల 26కు వాయిదాపడింది. భగీరథ్ ను అదుపులోకి తీసుకుని విచారించేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ పై మల్కాజ్గిరి పోక్సో ప్రత్యేక కోర్టు శుక్రవారం విచారణ జరిపింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణ ల కేసులో బండి భగీరథ్ ప్రస్తుతం రిమాండ్లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో మరిన్ని వివరాలు సేకరించేందుకు, నిందితుడిని పోలీస్ కస్టడీకి అప్పగించాలంటూ విచారణాధికారులు కోర్టును ఆశ్రయించారు. ఇరు పక్షాల వాదనలను పరిశీలించిన అనంతరం, న్యాయస్థానం ఈ పిటిషన్పై తదుపరి విచారణను ఈనెల 26వ తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.

## ప్రజా సేవకుడు ఉప్పల గోపాలరావుకు నివాళి

**ముద్ర, హైదరాబాద్ :** ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు మృతి సామాజిక వర్గాలకు తీరని లోటు. గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరులో 1936 మార్చి 1న జన్మించిన ఆయన చిన్నప్పటి నుంచే సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా ఎదిగారు. వ్యాపార రంగంలో అడుగుపెట్టి మిర్యాలగూడలో తొలి రైస్ మిల్‌ను స్థాపించి అనేక మందికి ఉపాధి కల్పించారు. "కష్టపడే వాడికి కమ్మని భోజనం దొరకాలి" అన్న లక్ష్యంతో 1976లో ప్రజా ఆలోచన వేదికను స్థాపించి సమాజంలో ఉన్న అసమానతలు, అన్యాయాలు, అవమానాలపై నిరంతరం పోరాటం చేశారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేవారు. సమాచార హక్కు చట్టం అమలుకు ఆయన చేసిన కృషి విశేషం.

అలాగే సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ స్థాపనలోనూ కీలక పాత్ర పోషించారు. సామాజిక బాధ్యతతో ప్రతి ఏడాది మున్సిపల్ సఫాయి కార్మికులను సన్మానించడం, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం ఆయన ప్రత్యేకత. మీడియాను సమాజానికి నాలుగో స్థంభంగా భావించి జర్నలిస్టులను ఎప్పుడూ ప్రోత్సహించేవారు.




అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూసిన ఉప్పల గోపాలరావు, మరణానంతరం కూడా తన పార్థివ దేహాన్ని వైద్య విద్య కోసం మెడికల్ కళాశాలకు దానం చేయడం ద్వారా సమాజ సేవకు అంకితభావాన్ని చాటిచెప్పారు.

ఆయన మృతి పట్ల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు కే. సత్యనారాయణతో పాటు పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పోలీసులకు పతకాల పంట



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** జాతీయ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. అద్భుత ప్రదర్శన కనబరిచి పతకాల పంట పండించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఇటీవల జరిగిన '2వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్లస్టర్ ఛాంపియన్‌షిప్ 2025–26 లో రాష్ట్ర పోలీస్ క్రీడాకారులు ఏకంగా 12 పతకాలను ఒక స్వర్ణం, 4 రజతాలు, 7 కాంస్యాలు కైవసం చేసుకున్నారు. వీరికి తోడు జాతీయ షూటింగ్ పోటీల్లో రాష్ట్రానికి చెందిన మరో అధికారి పతకం సాధించారు. ఈ విజేతలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించి, అభినందించారు.

**బ్యాడ్మింటన్, షూటింగ్‌లో సత్తా..**

లక్నోలో జరిగిన బ్యాడ్మింటన్ ఉమెన్స్ డబుల్స్ విభాగంలో రాష్ట్ర ట్రైనీ డీఎస్పీలు నేహా పురోహిత్, పి.లతీఫా ఆశా అద్భుత ఆటతీరుతో స్వర్ణ పతకం సాధించారు. లతీఫా ఆశా ఉమెన్స్ సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్– ఏసీపీ కొత్త కిషన్ రావుతో కలిసి మరో రెండు రజతాలు గెలుపొందగా.. 45+ మెన్స్ డబుల్స్‌లో గ్రేహౌండ్స్ ఏసీపీ మాచా శ్రీనివాసరావు, నార్కోటిక్స్ ఏసీపీ పెండ్యాల శ్రీనివాస్ జోడీ రజతం కైవసం చేసుకుంది. ఇక వివిధ కేటగిరీల్లో ఏసీపీలు దేవినేని ధనలక్ష్మి , శ్రీనివాసరావు,పి.కాశిరెడ్డి, ప్రసన్న లక్ష్మి , డీఎస్పీలు వశంశెట్టి మాధవి, నేహా పురోహిత్ కాంస్య పతకాలను తమ ఖాతాలో వేసుకున్నారు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన ఇండియా ఓపెన్ షూటింగ్ కాంపిటీషన్ లో రైఫిల్ & పిస్టల్ ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్ బి.జేమ్స్ బాబు మాస్టర్స్ విభాగంలో కాంస్య పతకం సాధించారు.

**టేబుల్ టెన్నిస్‌లోనూ..**

టేబుల్ టెన్నిస్ 50+ మిక్స్‌డ్ డబుల్స్‌లో ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్, హుజూరాబాద్ డీఎస్పీ వశంశెట్టి మాధవి రజతం సాధించారు. మాధవి మరో రెండు విభాగాల్లో ఆక్టోపస్ డీఎస్పీ జి.రాజు, మల్కాజిగిరి ఎస్సై సాయిప్రసాద్‌లతో కలిసి కాంస్యాలు సాధించగా.. కరీంనగర్‌కు చెందిన మహిళా ఏఎస్సైలు కారంగుల పద్మ, పల్లి ఉమారాణి జోడీ కాంస్యం దక్కించుకుంది. ఈ సన్మాన కార్యక్రమంలో పోలీసు క్రీడా విభాగం ఐజీపీ గజరావు భూపాల్, క్లస్టర్ టీమ్ మేనేజర్, డీసీపీ జి.నరసింహారెడ్డి, కోచ్ ఏ.అశోక్, పోలీసు స్పోర్ట్స్ ఆఫీసర్ ఆర్.వి. రామారావు తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో పోలీసు శాఖ ప్రతిష్ఠను పెంచిన క్రీడాకారులను డీజీపీ ప్రశంసించారు.

## ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తాం

**మేం అధికారంలో రాగానే చేసే మొదటి పని ఇదే- మాజీ మంత్రి హరీశ్ రావు**

**ముద్ర, తెలంగాణ బ్యూరో :** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి నుంచి మీడియాకు ప్రకటన విడుదల చేశారు. కేంద్ర పర్యావరణశాఖ కేవలం ఫార్మా సిటీకి మాత్రమే అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు.

## పల్లె ఆర్థిక ప్రగతిలో బ్యాంకుల పాత్ర కీలకం



**ముద్ర, తెలంగాణ బ్యూరో :** పల్లె ఆర్థిక ప్రగతిలో బ్యాంకుల పాత్ర కీలకమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని ఆయన బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్–డిపాజిట్ (సి.డి) నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయని చెప్పారు. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందన్న మంత్రి... నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని వివరించారు. వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయన్నారు. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.147.91 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని తెలిపారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 23-05-2026
www.mudranews.in | @mudranews



### క్రెడిట్ కార్డుల వాడకం తగ్గించండి

క్రెడిట్ కార్డులు, సులభమైన ఈఎంఐ ఆఫర్లకు వీలైనంత దూరంగా ఉండటానికి ప్రయత్నించండి. ఇవి భవిష్యత్తు ఆదాయాన్ని ముందే ఖర్చు పెట్టించి, మిమ్మల్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తాయి.




## విజయ్ ఎలక్ట్రికల్స్ సీఎండీ జై రమేష్ జన్మదినం

### - రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం




**ముద్ర, హైదరాబాద్:** విజయ్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సీఎండీ దాసరి జై రమేష్ 80వ జన్మదినం పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని టీసీసీ క్లబ్ లో విజయ్ ఎలక్ట్రికల్స్ పూర్వ ఉద్యోగులు, కార్మికులు సాంబమూర్తి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున, కార్మిక నాయకుడు శ్రీ సుదర్శన్ పాల్గొన్నారు.


ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకు వచ్చి వేలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన దాసరి జై రమేష్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 40 మంది రక్తదానం చేయడం గొప్ప విషయమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ ఎలక్ట్రికల్స్ పూర్వ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'లక్ష్య' విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ



**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని జడ్పీ మైదానంలో లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఫిజికల్ ఫిట్నెస్ అత్యంత అవసరమని అన్నారు. గత 14 ఏళ్లుగా విద్యార్థులకు అథ్లెటిక్స్‌లో శిక్షణ అందిస్తున్న కోచ్ మల్లేష్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకుని క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్ రెడ్డి, కోచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**ముద్ర, నారాయణపేట:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో గల చౌడేశ్వరి మాత అమ్మవారి ఆలయ నిర్మాణానికి భక్తుడు జరంగ్ రాము రూ.26 వేల విరాళం అందించారు. అంతకు ముందుగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అప్పిరెడ్డిపల్లి రాము, కురువ మనోజ్, గడ్డం వినోద్, మసి పవన్, జెట్టి అంజి, బాపన్ పల్లి రవి, ఉట్కూర్ నర్సింహులు, గురు మేస్త్రి, శంభు ప్రభాకర్, శంభు కృష్ణ, మన్నే ఎల్లప్ప, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ముద్ర, కాప్రా:** ఉప్పల్ డివిజన్ పరిధిలోని కేటీఆర్ నగర్‌లో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీధి ఆహార విక్రేతలకు అవగాహన ఉండాలి

### - జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్



**ముద్ర, శేరిలింగంపల్లి:** వీధుల్లో ఆహార పదార్థాలు అమ్మే వారికి ఆహార నిర్వహణపై పూర్తి స్థాయి అవగాహన ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ సూచించారు. ఫుడ్ సేఫ్టీ చట్టంలో భాగంగా శేరిలింగంపల్లి పరిధిలోని వీధి ఆహార విక్రేతలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఆహార విక్రేతలు ఆదాయం గురించి మాత్రమే ఆలోచించకుండా వినియోగదారుల ఆరోగ్యం పట్ల ఆలోచించాలని సూచించారు. నాణ్యతతో పాటు శుభ్రతను పాటించాలని, అలా పాటించే విధంగా వివిధ శాఖల అధికారులు చొరవ చూపాలన్నారు. ఆహార పదార్థాల కల్తీ వల్ల జరిగే పరిణామాలకు నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సుభద్రాదేవి ఆధ్వర్యంలో జోన్ ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం, 2006 నిబంధనల ప్రకారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సుమారు 110 మంది వీధి ఫుడ్ విక్రేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్రేతలకు హైజీన్ కిట్లు పంపిణీ చేశారు.

# ప్రజా పాలనతో నాగర్‌కర్నూల్ ఆదర్శంగా నిలవాలి

### - మంత్రి జూపల్లి కృష్ణారావు



**ముద్ర ప్రతినిధి, నాగర్‌కర్నూల్:**

నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రజా పాలనను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం గగ్గలపల్లి తేజ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ" సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతోందని తెలిపారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు.

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సుమారు 5 వేల ఫైళ్లను 15 రోజుల్లో క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్దిష్ట గడువులో పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్ దేవ్, సహాయం, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# డంప్‌యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరం

### - ఎంపీ ఈటల రాజేందర్



**ముద్ర, మల్కాజిగిరి:**

జవహర్‌నగర్ డంప్‌యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం అఖిలపక్ష నాయకులు, ప్రభుత్వ అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులతో కలిసి డంప్‌యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా ఒకే ప్రాంతంలో రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ చేసే విధానం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం–రాంకీ సంస్థ మధ్య చెత్తను పూర్తిగా రీసైకిల్ చేస్తామని ఒప్పందం కుదిరినా అమలు జరగడం లేదని విమర్శించారు. డంప్‌యార్డ్ ప్రభావంతో 40 కిలో మీటర్ల పరిధిలోని చెరువులు, భూగర్భ జలాలు తీవ్రంగా కలుషితమయ్యాయని ఆరోపించారు. గాలి, నీరు, ధ్వని కాలుష్యంతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, గర్భిణులకు గర్భస్రావాలు, పశుసంపద నష్టాలు పెరుగుతున్నాయని తెలిపారు. జీరో డిశ్చార్జ్, కాలుష్య నియంత్రణ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడ్డాయని అన్నారు. సమస్యపై ఇప్పటికే ముఖ్యమంత్రితో చర్చించినట్లు వెల్లడించిన ఈటల రాజేందర్, మూడు రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డికి ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రితో సమావేశమై శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపడతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఐఎంసీ చైర్మన్ బొమ్మల్లపెల్లి నరసింహ, జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, శాంతి కోటేశ్ గౌడ్, బుద్ధి శ్రీనివాస్, విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదవాడి సొంతింటి కల నెరవేరాలి

### - మంత్రి వాకిటి శ్రీహరి



**ముద్ర, నారాయణపేట:**

పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరినప్పుడే నిజమైన సంతృప్తి కలుగుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేటలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల యాక్షన్ ప్లాన్"లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ, తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనగా తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం పెంచేలా కొత్త అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో రేషన్ బియ్యం పంపిణీని సులభతరం చేయాలని, గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే కల్యాణ లక్ష్మి పథకంతో పాటు అదనంగా రూ.2 లక్షల ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 34 రిట్రోఫిటెడ్ మోటార్ వాహనాలు, 10 బ్యాటరీ వీల్‌చైర్లు, 8 ల్యాప్‌టాప్‌లు, 2 చెవి వినికిడి యంత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ దివ్యాంగ మహిళలు తప్పనిసరిగా స్వయం సహాయక సంఘాల్లో చేరాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎస్. శ్రీను, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, ఆర్డీవో ఎల్. రమేష్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, డీపీవో సుధాకర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

**ముద్ర కూకట్‌పల్లి:** దళిత వైతాళికుడు, సంఘసంస్కర్త మాదరి భాగ్యరెడ్డి వర్మ సేవలు దళిత సమాజానికి చిరస్మరణీయమని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కర్క డాకయ్య అన్నారు. శుక్రవారం మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కర్క డాకయ్య, కర్క నాగరాజు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ దళితుల విద్యాభివృద్ధి, సామాజిక చైతన్యానికి విశేష కృషి చేశారని కొనియాడారు. హైదరాబాద్ సంస్థాన కాలంలో దళిత బాలికల కోసం 26 పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారన్నారు. అలాగే జగన్మిత్ర మండలి, మన్యసంఘం, అహింసా సమాజం, ఆదిహిందూ సర్వీసెస్ వంటి సంస్థలను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు, దేవదాసి, జోగిని వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు పోరాడారని గుర్తుచేశారు.

లండన్ రౌండ్ టేబుల్ సమావేశంలో దళితుల తరపున మాట్లాడే అర్హత బి.ఆర్. అంబేద్కర్కే ఉందని ప్రకటించిన గొప్ప నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కర్క రవీందర్, హెచ్ఎల్ యూనియన్ నాయకులు కుతాడి కృష్ణా, పోలేపల్లి శ్రీకాంత్, గురజాల నాగరాజ్, ఐసిడి కంటైనర్ యూనియన్ నాయకులు పాషా, జగన్, బొమ్మర్ది సతీష్, రాజా నర్సింహా, మల్లికార్జున యాదవ్, కర్క మహేష్, రమేష్ పాటిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి




**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసు కెళ్లాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్ని శాఖల అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమా వేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహిళలకు రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు పారదర్శకంగా అందజేస్తున్నామని తెలిపారు. జూన్ 2 నుంచి ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేయనున్నట్లు, కొత్తగా రెండు లక్షల పింఛన్లు మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని వెల్లడించారు. ప్రభు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారు లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బుగుప్తా, ఎస్పీ జానకి, మేయర్ గుమ్మల మమత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బెక్కరి అనిత, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి నర్సింగరావు వర్ధంతి.. ఘన నివాళులు

**ముద్ర కూకట్‌పల్లి:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి నర్సింగరావు 12వ వర్ధంతి వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. వివేకానంద నగర్ కాలనీలోని వీఎన్ఆర్ సర్కిల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన కుమారుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ తన తండ్రి జీవితాంతం ప్రజాసేవకే అంకితమైన నాయకుడని ఆయన చూపిన సేవా మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు, కాలనీవాసులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వడ్డేపల్లి నర్సింగరావుకు ఘన నివాళులు అర్పించారు.



సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
శనివారం 23.05.2026
www.mudranews.in | @mudranews



**అత్యవసర నిధి:**



కనీసం 6 నెలల కుటుంబ ఖర్చులకు సరిపడా మొత్తాన్ని 'ఎమర్జెన్సీ ఫండ్' రూపంలో పక్కన పెట్టండి. ఇది అనుకోని అనారోగ్యం లేదా ఉద్యోగ సమస్యలు వచ్చినప్పుడు అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా కాపాడుతుంది.

# అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యం



**- జగిత్యాలలో క్రీడా మైదానం ఏర్పాటు చేస్తాం**

**- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుమంగళి గార్డెన్స్ లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. 99 రోజులపాటు పది అంశాలపై ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలు నివేదికలను తయారుచేసి దశలవారీగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు. ప్రభుత్వం ఎస్సీ, బీసీ మైనార్టీ వర్గాల విద్యకు ప్రాధాన్యమిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి సంబంధించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు స్థలం కేటాయించామని తెలిపారు. జగిత్యాలలో కేంద్రీయ విద్యా లయం ఏర్పాటుపై నడుస్తున్న వివాదంపై మంత్రి స్పందించారు. కేంద్రీయ విద్యాలయానికి అవసరమైతే మరో మూడు ఎకరాల స్థలం కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది అధిక మొత్తంలో వరి, మొక్కజొన్న దిగుబడులు వచ్చా యన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 35 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామన్నారు. 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉండాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల, ధర్మపురి మున్సిపల్ చైర్మన్లు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణాభివృద్ధికి రూ.840 కోట్లు మంజూరు

**- యూపీఎఫ్ నిధులు మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు**

**- కేంద్రం నుంచి నిధులు మంజూరుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు కృతజ్ఞతలు**

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**ముద్ర, కరీంనగర్:** అర్బన్ ఛాలెంజ్ ఫండ్ స్కీం లో భాగంగా కరీంనగర్ పట్టణ అభివృద్ధికి రూ.840 కోట్లు మంజూరైనట్లు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. నిధులు మంజూరైనందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులకు, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి ద్వారా మంజూరుకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ తో కలిసి పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధికి రూ. 840 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. అందులో కేంద్ర ప్రభుత్వం వాటా పోను మిగితా 630 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటాతో పాటు హడ్కో నుండి రుణం తీసుకొని కరీంనగర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. గత స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా మిగిలిన రూ.140 కోట్ల భాగస్వామ్యంలో రాష్ట ప్రభుత్వ వాటా రూ. 70 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రాజెక్ట్ ముగిసిపోవడం తో కేంద్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు ఇవ్వలేకపోయిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ డెబ్బె కోట్లతో మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ పార్కింగ్, వరదలు వచ్చినప్పుడు నీళ్లు నిలిచే ప్రాంతాల్లో పెద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి వినియోగిస్తామన్నారు. యూసీఎఫ్ నిధుల వల్ల నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి సహరించండని ప్రధానికి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కి లేఖలు ఇచ్చారన్నారు. అవి కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాంతలా జగన్ రెడ్డి, పాడిశేటి భూమయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, గుండటి శ్రీనివాస రెడ్డి, పెద్దిగారి తిరుపతి, బషీర్, సుదర్శన్, హనీఫ్, జిల్కర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు




**ముద్ర, కోరుట్ల:** జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలంలో వరుసగా వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం ఎస్సై సీహెచ్ రవి కిరణ్ విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. కథలాపూర్ మండలంలోని పోసానిపేటలో చిలుక నాగభూషణం ద్విచక్ర వాహనం, అదే గ్రామానికి చెందిన భాస్కర్ రె సెల్ ఫోన్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న మహారాష్ట్రలోని పర్బని జిల్లాకు చెందిన విష్ణు సోనావానే అరెస్టు చేసి వివరాలు సేకరించామన్నారు. మూడు రోజుల క్రితం బైక్, సెల్ ఫోన్ దొంగలించానని, అనంతరం సిరిసిల్ల, వేములవాడలో తిరిగి కమ్మర్పల్లి మీదుగా నిజామాబాద్ వెళ్లామని బయలు దేరినట్లు ఒప్పుకున్నట్లు చెప్పారు. మొబైల్, బైక్ ను స్వాధీనం చేసుకొన్నామన్నారు. అతడిపై గతంలో కామారెడ్డి, భీంగళ్ లో మోటర్ సైకిల్ దొంగతనం కింద రెండు కేసులు నమోదైనట్లు తెలిపారు. జైలుకు కూడా వెళ్లినట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం కోరుట్లలో హెచ్ఎఫ్ డీలక్స్ అనే మోటార్ సైకిల్ దొంగతనం చేశాడన్నారు. అది పాడైపోవడంతో మూడు రోజుల క్రితం కథలాపూర్ వరద కెనాల్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పడేసినట్లు చెప్పారు. అ బైక్ ను కూడా పంచనామా నిర్వహించి స్వాధీనపరచుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. కథలాపూర్ ఎస్సై సీహెచ్ రవి కిరణ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ముత్త య్య, అరుణ్, దినేష్, శ్రీకాంత్ లను కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ మెట్పల్లి డీఎస్పీ రాములు అభినందించారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా సెమినార్



**మహదేవపూర్, ముద్ర:** మండల కేంద్రంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర పై ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడారు సర్పంచ్ హసీనా భాను, పంచాయతీ కార్య వర్గం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

**- ఘనంగా జయంతి వేడుకలు**




**ముద్ర, కరీంనగర్:** దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని కలెక్టర్ చిత్రా మిశ్రా కొనియాడారు. ఎం.భాగ్యరెడ్డి వర్మ 138వ జయంతి వేడుకలను శుక్రవారం కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి కలెక్టర్ తో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్యకు, ప్రగతికి భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయన్నారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయ సాధనకు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడి షనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ డివిజ నల్ అధికారి మహేశ్వర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఏబీసీ కేంద్రం ప్రారంభం



**ముద్ర, కరీంనగర్:** నగరంలో వీధి కుక్కల నియంత్రణ, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఏర్పా టు చేసిన ఆధునిక యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రాన్ని శుక్రవారం మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఈ కేంద్రం కీలకంగా మారనుందని పేర్కొన్నారు. ప్రజల భద్రతతో పాటు జంతు సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీధి కుక్కలకు శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్సలు నిర్వహించి, రేబిస్ వ్యాక్సినేషన్ అందించనున్నట్లు చెప్పారు. జంతువుల సంఖ్యను నియంత్రించడం ద్వారా నగరంలో కుక్కల బెడద తగ్గడమే కాకుండా ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే వ్యాధులను కూడా నియంత్రించవచ్చని వివరించారు. జంతువులకు ఎలాంటి హాని కలగకుండా వైద్య నిపుణుల పర్యవేక్షణలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నగర పాలక సంస్థ జంతు సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, సురక్షితంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు, వెటర్నరీ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వం ఎక్కడ?

**- కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బీజేపీ ధర్నా**




**ముద్ర, కరీంనగర్:** ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బీజేపీ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడికాపులు కాస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటి వసతి, నీడ, రైతుల కోసం టర్పాలిన్ వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలో ధాన్యం తర్వాత ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న పండిందన్నారు. వాటిని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు విషయంలో చాలా జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ధాన్యం విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాలు, తరుగు పేరుతో దోపిడీని అరికట్టాలని, సంచులు రవాణా చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వడ్లలో బి కేటగిరీని తొలగించాలని, కల్లాల నుండి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంక్షేమం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం కొనుగోలు విషయంలో ఎందుకు జాప్యం చేస్తుందని ప్రశ్నించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు. నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మెట్లాచిట్టాపూర్ శివారులో అగ్ని ప్రమాదం



**ముద్ర, కోరుట్ల:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని మెట్లాచిట్టాపూర్ గ్రామ శివారులో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు వెయ్యి ఈత చెట్లు దగ్ధం కాగా బోర్వెల్, విద్యుత్ వైర్లు కూడా మంటల్లో కాలిపోయాయి. ఘటనతో రైతుకు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది. సమాచారం తెలుసుకున్న స్థానికులు, గీత కార్మికులు కలిసి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత వనం భారీగా దగ్ధం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

**పామాయిల్ తోట దగ్ధం..**

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని రైతు అల్గొట్ ప్రమోద్ కు చెందిన ఎకరంన్నర పామాయిల్ తోటతో పాటు దానికి సంబంధిచిన డ్రిప్ సిస్టమ్ ప్రమాదవశాత్తు పూర్తిగా దమమయ్యాయి. చేతుకు అందిన పంట కాలి బూడిద కావడంతో కన్నీటి పర్వంమయ్యాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

# అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అర్ధరాత్రి నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఎస్పీ జగిత్యాల, కోరుట్ల, మేడిపల్లి ప్రాంతాల్లో పర్యటించి పెట్రో లింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 23.05.2026
www.mudranews.in | @mudranews

7 తూర్పు తెలంగాణ
వరంగల్, ఖమ్మం, నల్గొండ
Warangal,Khammam,Nalgonda


## ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త



ఆన్‌లైన్ యాప్స్‌లో ఆఫర్లు చూసి ఆకర్షితులై అనవసరమైన వస్తువులను ఆర్డర్ చేయకండి. ఏదైనా నచ్చితే వెంటనే కొనకుండా, ఒక వారం రోజులు 'కార్ట్' లో ఉంచి ఆలోచిస్తే మీకే అది అనవసరం అనిపిస్తుంది.

## ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం

**మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**



**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్డి, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాలకు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందరికంటే పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, డేవిడ్, మస్తాన్, దయానందం, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లి లలిత విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయింపు

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క విగ్రహ ప్రతిష్ఠాపనకు భువనగిరి పట్టణంలోని రైతు బజార్, అమరవీరుల స్థూపం పక్కన స్థలాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం అధికారికంగా ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లి లలితక్క మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన గళంతో ప్రజలను, యువతను చైతన్యపరిచి, ఊరూరా తెలంగాణ ఉద్యమ భావాజాలాన్ని వ్యాప్తి చేశారని, ఆమె విగ్రహాన్ని భువనగిరి నడిబొడ్డున ఏర్పాటు చేసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ నెల 26న ఆమె 27వ వర్ధంతిని పురస్కరించుకుని, అత్యంత ప్రతిష్టాత్మకంగా విగ్రహ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లలితక్క విగ్రహ ప్రతిష్టాపనకు స్థలాన్ని కేటాయించడం పట్ల తెలంగాణ ప్రజానికం, ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సమన్వయ కర్తలు సూర్య ప్రకాష్, జన్ని వెన్నెల, మున్సిపల్ చైర్మన్ తంగెళ్ల పల్లి శ్రీవాణి రవి కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి, కౌన్సిలర్లు తుమ్మేటి పాండు, తోటకూరి విజయ వెంకటేష్, బొంతల నరసింహ రావు, మాజీ కౌన్సిలర్ ఉదరి లక్ష్మి సతీష్, వడిచర్ల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, ఉద్యమకారులు, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.



## క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతా యని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో ని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళాశాల మైదానంలో హోటల్ చాలుక్య గ్రాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న శ్రీనివాస్ శెట్టి ని అభినందించారు. కార్యక్రమంలో భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి –రవికుమార్, పట్టణ కౌన్సిలర్లు, ఆర్గనైజషన్ కమిటీ సభ్యులు సురేష్, రాజు, కిరణ్, నిరాజ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల ప్రకటన సహేతుకంగా లేదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను నామ మాత్రంగా పెంచిందని ఇది పెరిగిన ధరలకు అనుగుణంగా లేదని అన్నారు. 1.11 కోట్ల మంది కార్మికుల కు సంబంధించిన ఈ విషయంలో వాస్తవానికి ప్రభుత్వ ప్రకటనకు సంబంధం లేదన్నారు. 2012లో కనీస వేతనాలు నిర్ణయించారని పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాల పెంపు గురించి ఏనాడు పట్టించుకోలేదన్నా రు. దశాబ్ద కాలానికి పైగా జరిగిన ఆందోళనలు, పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణకు. అంగీకరించడం హర్షించదగ్గ పరిణా మమే అయినా ప్రభుత్వ ప్రకటన మాత్రం కార్మిక వర్గానికి విస్మయం కలిగించిందన్నారు. మూడు జోన్లలో నైపుణ్యతకు సంబంధించి నాలుగు కేటగిరీల్లో పెంచిన వేతనం శాస్త్రీయంగా, సమాంజసంగా లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా లేదు, కాబట్టి జోన్–1లో 25 శాతం నుండి 36కు, జోన్– 2లో 20 నుంచి 30 శాతం, జోన్–3లో 12 నుంచి 23 శాతం అతి తక్కువ పెరుగుదలను సూచించారని ఇది కార్మిక వర్గాన్ని తీవ్ర అసంతృప్తికి గురి చేసిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రెట్టింపుకు మించి పెరిగిన సందర్భంలో కనీస వేతనం కూడా ఆ స్థాయిలో పెరగాలన్నారు. కార్మికుల వేతనాలు దారుణంగా పడిపోతున్నాయని పదేళ్ల క్రితం రూ.70 ఉన్న కిలో నూనె ధర ఇప్పుడు రూ.180కి పెరిగిందని అదే రీతిలో వేతనాలను కూడా నిర్ధారించాల్సి ఉందని కోరారు. ఖమ్మంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఒప్పందంలో తాపీమేస్త్రీకి రూ.1,050 చొప్పున ధర నిర్ణయించారని కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనం సహేతుకంగా లేదని, కనీస వేతనం నెలకు రూ.26 వేలకు తగ్గకుండా ఇవ్వాలని రెండేళ్ల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుతున్నాయని గుర్తు చేశారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ధరలను నియంత్రించలేని ప్రభుత్వం కనీస వేతనాలను నిర్ధారించేటప్పుడు ప్రస్తుత పరిస్థితులను గమనంలోకి తీసుకోవాల్సి ఉందన్నారు. రూ.26 వేలకు తక్కువ కాకుండా కనీస వేతనాలను నిర్ధారణ చేసి నైపుణ్యతల ఆధారంగా పెరుగుదల ఉండాలని లేనిపక్షంలో ఏఐటియుసి పక్షాన ఆందోళన తప్పదని హెచ్చరించారు.

## ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించేందుకు

# రాజకీయ పార్టీలు సహకరించాలి

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** ఓటరు జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ దివాకర టీఎస్ కోరారు.శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ప్రత్యేక ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని, 25 జూన్ నుంచి 24 జూలై వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని స్పష్టంగా చేశారు. విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగిన అనంతరం తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వివరించారు. ప్రతి ఇంటికి బిఎల్ఓ లు కనీసం మూడుసార్లు వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపడతారని పేర్కొన్నారు. మరణించిన, వలస వెళ్లిన, తదితర ఓటర్ల విషయంలో తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.బూత్ లెవెల్ లో ఏజెంట్లను నియమించి తమ ఎన్నికల యంత్రాంగానికి సహకరించేలా చూడాలన్నారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్లు జనన, పాస్‌పోర్ట్, విద్యార్హత, కుల, తదితర 12 రకాలు డాక్యుమెంట్స్ ను సమర్పించవలసి ఉందని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ



ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని సరైన వివరాలు అందించేలా తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను సమర్పించాలన్నారు. ఫారం–6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, ఫారం–8 ద్వారా సవరణలు చేపడతామని తెలిపారు. ఆధార్ నంబర్ ఇవ్వడం ఐచ్ఛికమని స్పష్టం చేశారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఎదురైతే బీఎల్వోలు, హెల్ప్‌లైన్, ఈసీఐ ఓటర్స్ పోర్టల్ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు కూడా ఫారాలు సమర్పించవచ్చని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలు బీఎల్ఏలను నియమించిన వెంటనే వారికి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధి

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్దిదారులు ఇంటి నిర్మాణం లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు.ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోద వుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు మరింత వేగవంతం

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య**

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని, త్వరలో ప్రభుత్వం 2వ విడత ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, గ్రామాల అభివృద్ధి కొరకు అనేక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేస్తుందన్నారు. తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు వివిధ వ్యాపార రంగాలలో రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందించి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. భువనగిరి శాసన



సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలు గౌరవంగా జీవించడం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుంది .విద్య రంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రాథమిక పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం పథకం త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, పిల్లలలో పోషకాహార లోపాన్ని నియంత్రించేందుకు ఈ పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నియోజకవర్గ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరీచేయడం జరిగిందని అన్నారు, ఈ పాఠశాలల ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి బీమా సదుపాయం కల్పించేలా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఎక్కడైనా నీటి సమస్య వస్తే వెంటనే సమస్య పరిష్కరించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. బడిబాటలో ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులను నమోదయ్యేలా చూడాలన్నారు. గ్రామ పంచా యతీ భవనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మధ్యాహ్నం భోజన పథకంలో ఇంటర్మీడియట్ వరకు మంచి పౌష్టికాహారంతో భోజనం అందించడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ కలెక్టర్ వెంకరెడ్డి,జెడ్పి సి ఈ ఓ శోభారాణి,గ్రంధాలయం చైర్మన్ అవేజ్ చిస్తీ, ఆలేరు, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చైతన్యమహేందర్, విమల వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ లు తంగెల్లపల్లి శ్రీవాణి, బాలమణి భాస్కర్, గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, డి ఆర్ డి ఏ నాగిరెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

**కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**ముద్ర, సూర్యాపేట జిల్లా ప్రతినిధి:** జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయి అధికారులు సమష్టి ఆలోచనలతో, కలిసికట్టుగా పనిచేస్తూ జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి నివేదికపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం స్థానిక రవి మహల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారికి తోడుగా ఉంటారని భరోసా ఇచ్చారు. మహిళా సంఘాల భవనాలకు ప్రాధాన్యత గ్రామాల్లో మహిళా సంఘాలకు సొంత భవనాలు లేకపోతే, సంబంధిత ఎంపీడీఓ ద్వారా తగిన ప్రతిపాదనలు పంపించాలని, వాటికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 370కి పైగా భవనాల ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో ఇప్పటికే 200 మహిళా సంఘ భవనాలకు గ్రౌండింగ్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో మహిళల సౌకర్యార్థం రూ.10 లక్షల వ్యయంతో షెడ్స్ నిర్మించుకునే అవకాశం ఉందని, వీటి కోసం కూడా త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 50 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూపొందించిన 342 ప్రత్యేక పరికరాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరికరాలను ప్రత్యేకంగా 'అలింకో' కంపెనీ ద్వారా నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయించినట్లు తెలిపారు. అనంతరం ఎస్పీ కె.నరసింహ మాటాడుతూ మాదకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సమాజంలో యువతను, విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి లాంటి మాదకద్రవ్యాలను కూకటి వేళ్లతో పెకలించి వేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగాపనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల అత్యాశను ఆసరాగా చేసుకుని ఆర్థికంగా దోచుకుంటున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. మహిళలు, పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్లు, షీ టీమ్స్, మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు మరింత పటిష్టంగా పనిచేస్తూ బాధితులకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ ఇతర ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల నివారణ, మహిళా భద్రత, రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. పోలీస్ శాఖ తరపున క్షేత్రస్థాయిలో చేపడుతున్న వివిధ సేవా, రక్షణ కార్యక్రమాలను ఎస్పీ నరసింహ కలెక్టర్‌కు వివరించారు కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మరణించిన ఇద్దరు ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక ఆర్డర్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సిపిఓ కిషన్, డి ఎస్ సి డి ఓ దయానందరాణి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, సర్పంచులు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ కిట్ పంపిణీ



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి పట్టణంలో సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, నల్లగొండ జిల్లా కార్యదర్శి అమీన్ బాబా సహకారంతో క్రికెట్ కిట్ పంపిణి చేశారు. మున్సిపల్ చైర్మన్ తాంగేళ్ళపల్లి శ్రీవాణి, జిల్లా గ్రంధాలలయం చైర్మన్ అవైస్ చిస్తీ మాట్లాడుతూ ఈ క్యాంపు వల్ల దాదాపు నల్లగొండ జిల్లాలో 12 మంది, లీగ్ కు 5 మంది స్టేట్ కు ఎంపికయ్యారని తెలిపారు. క్రీడాకా రులు రోహిత్, క్రాంతి, లక్ష్మణ్, వేణు, మహేష్ అభినందించారు. ఇంచార్జి అబోతుల కేతన్, కోచ్ సతీష్ లు పాల్గొన్నారు.


## సేవారంగంలో ముందుండాలి

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** సేవారంగంలో యువత ముందుండాలని జిల్లా యువజన, క్రీడల అధికారి ధనంజనేయులు అన్నారు. భువనగిరి ఖిల్లా, యాదగిరిగుట్టలోని స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అభినవ్, వినోద్, హెరిటేజ్ మెంబర్ అంజయ్య, టూరి జం పోలస్ సంతోష్, మమత, దుర్గ, నవభారత్ యువజన సంఘం నాయకుడు సరగడ కరుణ్, మెరుగు మధు, సినిమా సెన్సార్ బోర్డు మెంబర్ మెరుగు మధు యువకులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 23.05.2026
www.mudranews.in | @mudranews



**చిన్న ఖర్చులపై నిఘా పెట్టండి:**



రోజు వారీ కాఫీలు, బయటి తిండ్లు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు వంటి చిన్న చిన్న ఖర్చులను నిర్ల క్ష్యం చేయొద్దు. నెలాఖ రున ఈ చిన్న మొత్తాలే పెద్ద ఖర్చుగా మారి పొదుపును దెబ్బతీస్తాయి.

# అందరి కృషితోనే జిల్లా అభివృద్ధి..

**- కలెక్టర్ ప్రతిమా సింగ్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సమిష్టి కృషితోనే జిల్లా ప్రగతి సాధ్యమ వుతుందని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు రాధిక భూపతి రాజ్, లావణ్య, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, స్థానిక అవసరాలు, ప్రాధాన్యతలను నేరుగా తెలుసుకొని అభివృద్ధి కార్యాచరణ రూపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమ విలువైన సమయాన్ని కేటాయించి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల హాజరు కేవలం కార్యక్రమంలో పాల్గొనడం మాత్రమే కాదన్నారు. ప్రభుత్వం, ప్రజల మధ్య ఉన్న నమ్మకానికి, బాధ్యతాయుత పాలనకు ప్రతీక అన్నారు. ఇప్పటి వరకు ఏడు అంశాలు పూర్తయ్యాయన్నారు. ముడు అంశాలు ఉన్నాయన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కుటుంబ జీవన భద్రత కోసం బీమా పథకాల అమలు, భూమి సారాన్ని కాపాడేందుకు పంటల మార్పిడి, లాభదాయక వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధి కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులతో సాధ్యం కాదన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ఒకే దిశలో కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఈగల్ టీమ్ ద్వారా డ్రగ్స్‌కు సంబంధించిన కార్యకలాపాలను గుర్తించి, నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం వైద్యారోగ్య, గృహ నిర్మాణ శాఖ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం, గ్రామీణాభివృద్ధి, మహిళా శక్తి – రైతు సేవా కేంద్రం తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**ముద్ర ప్రతినిధి, మెదక్:** పశువుల అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.వి. శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోలపల్లి చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవ పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**రేగోడ్ పోలీస్ స్టేషన్ తనిఖీ..**

రేగోడ్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ డి. వి. శ్రీనివాస్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసు ఫైళ్లు, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దర్యాప్తు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రేణుక, సందీప్ రెడ్డి, ఏఎస్సై శంకర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలి

**ముద్ర, హైదరాబాద్:** అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయా లని ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డా.భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, ఇకముందు చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సమాజంలోని అన్న వర్గాల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు.

# పురాతన కట్టడాలను కాపాడాలి



**ముద్ర ప్రతినిధి, మెదక్:** పురాతన కట్టడాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. పర్యాటక వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం మెదక్ పట్టణంలోని దాయర పురాతన కట్టడాలైన బావి, దేవాలయాలు సందర్శించారు. అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు యువత, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక వారోత్సవాల పురాతన దేవాలయాలు, కట్టడాలు సందర్శిస్తున్నామన్నారు.

స్వామి బావిని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి తుది మెరుగులతో బావిని పునరుద్ధరిస్తామన్నారు. బావితరాలకు ఈ బావి గొప్పతనాన్ని తెలిపే విధంగా తీర్చి దిద్దుతామన్నారు. మెదక్ జిల్లాలోని పర్యాటక శోభ సంతరించే విధంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి మౌలిక వసతులు కల్పనపై పటిష్ట చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హీరో సుమన్ ను కలిసిన కరాటే మాస్టర్లు



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ఆంధ్ర ప్రదేశ్ సినిమా టెలివిజన్, థియేటర్ డైరెక్టర్ గా ఎన్నికైన హీరో సుమన్ తల్వార్ ను శుక్రవారం మెదక్ జిల్లా కరాటే మాస్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కరాటే మాస్టర్లు మాట్లాడుతూ సీనియర్ సినిమా యాక్టర్ ను గుర్తించినందుకు తమకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. సుమన్ వల్ల మన దేశంలో కరాటేకు మంచి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. మాస్టర్ నగేష్ మల్లూరి, గుర్రాల అశోక్, నవీన్ చారి, నాగేంద్ర, దినాకర్, లావణ్య, ప్రసన్న తదితరులు ఉన్నారు.

## నిరాశ్రయులకు పోలీసుల అండ

**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** నిరాశ్రయులైన పలువురికి నిర్మల్ పోలీసులు బాసటగా నిలిచారు. వారికి ఆశ్రయం కల్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొద్ది రోజులుగా తీవ్రమైన ఎండల కారణంగా పట్టణంలోని రోడ్లపై, బస్టాండ్లలో ఆశ్రయం పొందుతున్న పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండ వేడిని తట్టుకోలేక పలు ప్రాంతాల్లో పలువురు మృతి చెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్పీ జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మల్ టౌన్ పోలీసులు కొంత మంది నిరాశ్రయులను వృద్ధాశ్రమాలకు తర లించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, ఎస్ఐ జ్యోతిమణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## క్రికెట్ పోటీలు ప్రారంభం

**ముద్ర, కోరుట్ల:** మండలంలోని రేగుంటలో శుక్రవారం నూతన గ్రౌండ్, ఆర్ పీ ఎల్ సీజన్ – 4 క్రికెట్ పోటీలను సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గనవేని నందిని మల్లేష్ ప్రారంభించారు. కాగా గ్రౌండ్ అభివృద్ధి నిర్మాణానికి, రేగుంట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు సహకరిస్తున్నవారందరికీ రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, వార్డ్ సభ్యులు ఎండీ భసీర్, కలసాని రాజన్న, కత్తి నరేష్, ఎండీ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్తర తెలంగాణ వార్తలు..**

# దళితుల ఆశాజ్యోతి భాగ్యరెడ్డి వర్మ

**- కలెక్టర్ భవేష్ మిశ్రా**



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** దళిత వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహా మనిషి మాదరి భాగ్యరెడ్డి వర్మ అని కలెక్టర్ భవేశ్ మిశ్రా కొనియాడారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం భాగ్యరెడ్డి వర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లా డారు. జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంక ర్, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, సీపీఓ జీవ రత్నం, ఉపాధి కల్పన అధి కారి విజయలక్ష్మి, డీపీఆర్ వో విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

**ప్రజా పాలనతో అభివృద్ధి పథం..**

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక తో జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. జిల్లా స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భైంసా, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్లు దత్తాద్రి, అంకం మౌనిక, ఏఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

## వేతనాల పెంపుదలలో శాస్త్రీయత లేదు



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాల పెంపుదలలో శాస్త్రీయత లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపుదల శాస్త్రీయంగా లేదన్నారు. దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వేతనాలు సవరించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులు, కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టడం తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో కనీస వేతనాలను 3 జోన్లు (మున్సిపల్ కార్పొరేషన్స్, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలు)గా విభజించి వేర్వేరుగా ప్రకటించడాన్ని, అలాగే బేసిక్ కరువుభత్యాన్ని సరిగా పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఇప్పటికే పొందుతున్న వేతనాల కన్నా తక్కువ నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. 2020–2021 సంవత్సరంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సలహామండలి బోర్డు అన్‌స్కిల్డ్ కార్మికుడికి రూ. 18,019 కనీస వేతనం ఇవ్వాలని సిఫార్సు చేసిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా రూ.16 వేలు మాత్రమే ప్రకటించడం అన్యాయమన్నారు. పెరిగిన ధరలు, 1948 కనీస వేతనాల చట్టం, డాక్టర్ అక్రోయిడ్ ఫార్ములా సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం శాస్త్రీయంగా లెక్కిస్తే కనీస వేతనం రూ. 32 వేలు ఇవ్వాలన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా కనీస వేతనాన్ని రూ. 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘాల డిమాండ్లను, సలహామండలి సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని ఈ వేతనాల పెంపును సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, మామిడాల కనకయ్య, కాట మధు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**ముద్ర ప్రతినిధి, జగిత్యాల:** జగిత్యాల పట్టణ అభివృద్ధి తో పాటు పరిశుభ్రతకు అధికారులు, ప్రజలు సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. పట్టణంలోని 42వ వార్డు లో రోటరీ పార్క్ పక్కన రూ.48 లక్షలతో నూతనంగా వేసిన బీటీ రోడ్డు ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, పీసీసీ సెక్రెటరీ బండ శంకర్, కమిషనర్ సత్య ప్రణవ్, కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ పాల్గొన్నారు.

Printed and published by Executive Director Aliminati Indra Reddy, on behalf of M/s Networth Media Private Limited. Printed at Colour Dot Graphics, Ali cafe X Road, Amberpet, Hyderabad-500013.Published at H. No. 6-3-569/2, unit 4A Fourth Floor, Kamadhenu, Rockdale compound, Somajiguda, Hyderabad-500082. Editor: Y. Narender Reddy. RNI No: TELTEL/2013/50413. email: mudradaily@gmail.com